

# తెలుగు నేర్పడం ఎలా?

'ఒకటో తరగతి వాచకాల' గురించీ
'వయోజన వాచకాల' గురించీ
పరిశీలనలూ, సూచనలూ!

రంగనాయకమ్మ

# తెలుగు నేర్పడం ఎలా?

'ఒకటో తరగతి వాచకాల' గురించీ
'వయోజన వాచకాల' గురించీ
పరిశీలనలూ, సూచనలూ!


## రంగనాయకమ్మ



**స్వీట్ హోమ్ పబ్లికేషన్స్**
76, లేక్-సైడ్ కాలనీ
( దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
**హైదరాబాదు - 500 033**

తెలుగు
నేర్పడం ఎలా?

పేజీలు : **330**
[ రాయల్ సైజులో,
హార్డ్ బౌండ్‌తో ]

**ధర: 50 రూ.లు**

**రచనా కాలం:**
1990 జూలై నించీ
డిసెంబర్ వరకూ

**1** వ **ముద్రణ** : 1991 జనవరి
**2** వ **ముద్రణ** : 1997 జూన్
**3** వ **ముద్రణ** : 2006 మార్చి
**4** వ **ముద్రణ** : 2006 సెప్టెంబర్
**5** వ **ముద్రణ** : 2007 జూన్
**6** వ **ముద్రణ** : 2008 జనవరి

కంపోజింగ్ & పేజ్ మేకప్:
**ఎన్.ధనలక్ష్మి, ఎన్.రఘురామయ్య**

ముద్రణ:
**చరితా ఇంప్రెషన్స్**
1-19-1126/బి,
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 500 020.

ప్రతులకు:
**అరుణా పబ్లిషింగ్ హౌస్**
ఏలూరు రోడ్డు
**విజయవాడ - 520 002.**
(ఫోన్: 0866 - 2431181)

**రంగనాయకమ్మ అడ్రసు:**
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# విషయ సూచిక

[ఈ పుస్తకంలో, 7 భాగాలు ఉన్నాయి.]


పేజీ

**ముందు మాటలు** 7

[1 వ, 2 వ, 3 వ ముద్రణలకు రాసినవి]

## 1 వ భాగం
## తెలుగు నేర్పడం ఎలా? 11

★ అక్షరాల మాల - 16
★ అక్షరాల్ని గుర్తించే ఆటలు - 26
★ మాటలు ప్రారంభం - 37
★ ఒకటవ తరగతి వాచకం గురించి - 44
★ పాఠాల వరస - 48
★ పాఠంలో మాటల వరస - 48
★ మాటలు ఇవ్వడంలో జాగ్రత్తలు - 49
★ పాఠం చెప్పేటప్పుడు టీచరు గుర్తు పెట్టుకోవలిసిన సూచనలు - 50
★ పిల్లలకు శబ్దాలతో పరిచయం - 51
★ గుణింతము - 61
★ అం, అః - ల గురించి - 64
★ ౦ - అనేది అచ్చా, హల్లా? - 64
★ బరువు హల్లులతో మాటలు - 66
★ ఒక్క అక్షరం మాటలు - 69
★ ఇంకో రకం ఒత్తులు - 71
★ ఒత్తుల్లో తేడాలు - 74
★ ఒత్తుల అక్షరాలకు ఒత్తులు పెట్టగలమా? - 76
★ పాత అక్షర మాల - 81
★ తీసి వెయ్యవలిసిన 10 అక్షరాలు - 82
★ **ఋ ౠ** - ల ఒత్తు గురించి - 87
★ ఈ అక్షర మాల శాస్త్రీయమైనది - 90
★ వాక్యం అంటే? - 93
★ ఒక్క మాట వాక్యాలు - 96

# 2 వ భాగం

## ఒకటో తరగతి వాచకం ఎలా వుండడం పిల్లలకు మంచిది? 97


★ వాచకం ముఖ చిత్రం - 97
★ వాచకంలో పాటించవలిసిన నియమాలు - 100
★ 2 వ తరగతి తెలుగు వాచకంలో - 103


# 3 వ భాగం

## కొన్ని ఒకటో తరగతి వాచకాలు 104

[ఈ భాగంలో, **16** వాచకాలు ఉన్నాయి.]


★ వాచకాల ముఖ చిత్రాలు - 107
★ అక్షర మాల ఎక్కడ? - 108
★ వాచకాల్లో మొదటి అడుగు - 111
★ రెండో అడుగు - 114
★ గుణింతం గురించి ఏమిటి? ఎక్కడ? - 118
★ అసలు పాఠాలు ఎలా ఉన్నాయి? - 121
★ ముసలమ్మ లబలబ - 134
★ రెండు తేనె చుక్కలు, కుండెడు విషంలో - 135
★ తెలుగు వాచకానికి ఎంత జబ్బు చేసిందో! - 139
★ బాలలకు శిక్షే బాల శిక్ష - 146
★ ఎక్కాలు నేర్పే సరైన పద్ధతి - 148
★ ఒకటో తరగతి పిల్లలూ, దీపావళికి జరీ చీరలే కట్టుకోండేం? - 152
★ పాఠాల్లో శబ్దాల తప్పులు - 155

# 4వ భాగం

17వ, 18వ వాచకాల ప్రత్యేకత! 157

17వ వాచకం

తొడ పాశాలూ, ముంత పొగలూ ఎంత సుఖమో! 157

★ రూప సామ్య పద్ధతి - 161

18వ వాచకం

ఈ ఈగ గరగర, ఆ ఈగ బరబర 164

★ వాచకాల్లో కథల మంచి చెడ్డలు - 166

# 5వ భాగం

19వ వాచకం,

కొత్త 'తెలుగు భారతి' కొత్తదనం 172

★ తెలుగు భారతా, హాస్య భారతా? - 182
★ పనికి మాలిన తనంలో కొత్తదనం - 188
★ మంచి వాచకం స్థిరంగా వుండకూడదా - 193
★ ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు - 196
★ వ్యతిరేక వాదనలకు నా జవాబులు - 198
★ మీ ప్రేమ, పిల్లల మీదా,
వాచక రచయితల మీదా? - 198
★ పాతా కొత్తా కాదు, మంచీ చెడ్డా!
సరియైనదీ, సరి కానిదీ! - 202

# 6 వ భాగం

## అయోమయ వయోజన వాచకాలు 207

[ఈ భాగంలో, **7** వాచకాలు ఉన్నాయి.]


★ చదువు ముందు చదువు లేని పెద్దలు కూడా పిల్లలే - 208
★ ప్రభుత్వాల ప్రయత్నాలు - 213
★ **7** వయోజన వాచకాల పేర్లు - 214
★ కార్యకర్తలకు అగ్ని పరీక్షలు - 214
★ చదువు ఉండేలూ, విద్యార్థి కాకులూ - 219
★ విద్యాబోధనా, నిరంకుశ పాలనా? - 220
★ మలచగలం, నమలగలం - 224
★ చలి - సలి గానా, సలి - చలి గానా? - 228
★ అయోమయంలో గందరగోళం - 234
★ వయోజన విద్య కావలసింది,
మొదట ఆ వాచకాల రచయితలకే - 244
★ ప్రత్యేక వయోజన వాచకాల వాదన ఏమిటి? - 249
★ కూలీలు, మహారాజుల్లా బతకడం ఎలా? - 253
★ కష్టపడితే సుఖం అట! - 260
★ అభివృద్ధికి సూత్రం - 264


# 7 వ భాగం

## అనుబంధం - 1 268

[ఈ భాగంలో, **4** కొత్త వాచకాలు ఉన్నాయి]


**1**. ఓరియంట్ లాజ్మన్ వారి '**తెలుగు పలుకు**' - 269
**2**. '**తెలుగు అక్షరాస్యత 60 గంటల్లో**' - **275**
**3**. సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ వారి '**ఆరోహణ్**' - **280**
**4**. అక్షర సంక్రాంతి వాచకం - **296**


## అనుబంధం - 2 302

[ 6 వ ముద్రణలో చేర్చినది ]

## ముగింపు మాట 328

★

# 3 వ ముద్రణ సమయంలో
# ముందు మాట

**ఈ** పుస్తకానికి **మొదటి ముద్రణ** 1991 జనవరిలో. అప్పుడు, **18** ఒకటో తరగతి వాచకాల మీదా, **6** వయోజన వాచకాల మీదా రాశాను. వ్యాసంలో అప్పుడు ఆ సంఖ్యలనే చెప్పాను. **రెండో ముద్రణ** 1997 జూన్‌లో. అప్పుడు, ఒక కొత్త ఒకటో తరగతి వాచకాన్నీ, ఒక కొత్త వయోజన వాచకాన్నీ కూడా ఇందులో చేర్చాను. అయినా అప్పుడు కూడా వ్యాసంలో, వాచకాల సంఖ్యల్ని **18 + 6** గానే చెప్పి, ఆ పైన 2 కొత్త వాచకాల్ని చేర్చానని అప్పటి ముందు మాటలో చెప్పాను.

ఇప్పుడు ఇది **మూడో ముద్రణ.** వాచకాల సంఖ్యల్లో గందరగోళం లేకుండా చెయ్యడం కోసం, ఇప్పుడు వ్యాసంలో ప్రతీ చోటా ఒకటో తరగతి వాచకాల సంఖ్యని **19** గానూ, వయోజన వాచకాల సంఖ్యని **7** గానూ మార్చాను. ఈ **19 + 7** సంఖ్యలు మొదటి నించే వున్నవి కాదని, ఈ పుస్తకంలోనే వున్న వెనకటి 'ముందు మాటల్ని' చూస్తే తెలుస్తుంది.

అంతే కాదు, ఈ మూడో ముద్రణలో ఇంకా **2** కొత్త ఒకటో తరగతి వాచకాల్నీ, **2** కొత్త వయోజన వాచకాల్నీ కూడా ఇందులోకి తీసుకున్నాను. ఈ **4** కొత్త వాచకాల్నీ ఇప్పుడు **'అనుబంధం'** గా చివర్లో చేర్చాను. ఇప్పుడు, మొత్తం అన్నీ కలిసి, 30 వాచకాలు. ఈ పరిశీలనలోకి రాని అనేక వాచకాలు బైట వుండి వుంటాయి. ఈ వాచకాల తీరుతెన్నులు చూస్తే, తెలుగు విద్యా బోధన పరిస్తితిని అర్థం చేసుకోవచ్చు.

మొదటి ముద్రణకూ, రెండో ముద్రణకూ రాసిన 'ముందు మాటలు' చూస్తే, ఈ పుస్తకానికి సంబంధించిన ఇతర విషయాలు కూడా తెలుస్తాయి.

ఈ వ్యాసం **2వ, 3వ** ముద్రణ సమయాల్లో అక్కడక్కడా తగ్గింపులూ హెచ్చింపులూ జరిగి, చాలా మార్పులకు లోనయింది.

వయోజన వాచకాలలో వున్న కొన్ని బొమ్మల్ని, వాటి ప్రచురణ కర్తల అనుమతితో, ఈ పుస్తకంలో, 6వ భాగంలో చేర్చాను.

**ఇంకో విషయం:**

నేను ఈ మధ్యనే, ఒకటో తరగతికి, **తెలుగు వాచకం** రాశాను. రాయల్ సైజులో **64** పేజీలతో. నా ఇతర పుస్తకాలు దొరికే చోటే ఇది దొరుకుతుంది.

**రంగనాయకమ్మ,** 15-2-2006

## మొదటి ముద్రణకు రాసిన
# ముందు మాట

'తెలుగు నేర్పడానికి 400 పేజీల పుస్తకమా?' - అని ఎవరికైనా ఆశ్చర్యం కలిగితే, దానికి బాధ్యత నాది కాదు; వారిదే! అంటే, తెలుగు నేర్పడానికి 'ఒకటో తరగతి' వాచకాలూ, 'వయోజన' వాచకాలూ 'సక్రమంగా' గాక, 'అక్రమంగా' రాసిన వారిది!

సరైనదీ, తార్కికమైనదీ, హేతు బద్ధమైనదీ అంతా - సక్రమం! దానికి విరుద్ధమైనదంతా - అక్రమమే.

ఈ పుస్తకంలో - తెలుగు ఎలా నేర్పాలో చెప్పింది కొన్ని పేజీల వరకే. మిగిలిందంతా తెలుగు ఎలా నేర్పకూడదో చెప్పడానికే. 'ఎలా నేర్పాలో' చెప్పినా, 'ఎలా నేర్పకూడదో' చెప్పినా, సారాంశం ఒకటే.

నే నీ పుస్తకం ప్రారంభించింది - వయోజన విద్యా కార్యక్రమాలూ, అక్షర జ్యోతులూ - వంటి ప్రభుత్వ పథకాలు చూసి ముచ్చటపడి కాదు. ఆ రకం పథకాలతో వయోజనులు విద్యావంతులవుతారని గానీ, విద్యావంతులైనంత మాత్రాన వారి సమస్యలు పరిష్కారమవుతాయని గానీ, నా కేమీ భ్రమలు లేవు.

ఒకటో తరగతి వాచకాల్లో చాలా విభాగాల మీద నాకు చాలా కాలం నుంచీ చాలా ప్రశ్నలు వున్నాయి. వయోజన వాచకాల మీద అంత కన్నా ఎక్కువ ప్రశ్నలు వున్నాయి. 'వయోజనులకు' చదువు ప్రారంభించడానికి ప్రత్యేక వాచకాలు అవసరం లేదనీ, ఒకటో తరగతి వాచకాన్నే పెద్ద వాళ్ళకు కూడా ప్రారంభించా లనీ, వయోజన వాచకాలు రెండో దశలో మాత్రమే తేడాగా వుండాలనీ, చాలా కాలం నించీ నా అభిప్రాయం. దీని మీద ఎప్పుడన్నా 'రెండు ముక్కలు' రాయాలనే అభిప్రాయం చాలా రోజుల నించీ వుంది.

**'వాడుక భాషే రాస్తున్నామా?'** అనే నా వ్యాసం, పుస్తకంగా ప్రింటవడం ప్రారంభమైనప్పుడు, 'తెలుగు నేర్పే' పుస్తకాల గురించి చాలా కాలం నించీ నేను రాయాలనుకుంటున్న దాన్ని 'కొన్ని సూచనలు'గా క్లుప్తంగా 10, 15 పేజీల్లో రాసి, ఆ పుస్తకంలో 'అనుబంధం'గా చేర్చాలనే వుద్దేశ్యంతో మొదట ఈ పని ప్రారంభించాను. ఇంట్లో వున్న ఒకటో తరగతి వాచకాలకు తోడు, ఇంకా దొరికిన కొన్ని వాచకాలూ, వయోజన వాచకాలూ కూడా చూస్తే, ఈ పని 10, 15 పేజీలతో సాధ్యం కాదనీ, కనీసం 100 పేజీల దాకా పోవచ్చనీ తోచి, దీన్ని 'వాడుక భాష ...' పుస్తకంలో చేర్చే అభిప్రాయం మార్చుకున్నాను. 100 పేజీలతో 15 రోజుల్లో పూర్తి కావచ్చుననుకున్న పని, 410 పేజీలతో 5 నెలలు దాటించి ముగిసింది!

**18** ఒకటో తరగతి వాచకాల్నీ (ప్రభుత్వ ప్రచురణలూ, ప్రైవేటు ప్రచురణలూ కూడా), **6** వయోజన వాచకాల్నీ (ప్రభుత్వ ప్రచురణలు) ఇందులోకి తీసుకున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు నేర్పే కార్యక్రమానికి ఆధారమైన పుస్తకాల్లో కొన్ని ఇవి. ఈ వాచకాల్లో విషయాలు చూస్తే, ఎంత కాలం పట్టినా సరే వీటి మీద రాయక తప్పదనే అభిప్రాయానికి వచ్చాను. ఈ వాచకాల్లో ఉన్న అస్త వ్యస్తతల తోటీ, గందరగోళాల తోటీ పోలిస్తే, వాటిని వివరించడానికి ఈ పుస్తకంలో చెప్పిందంతా చాలా తక్కువే.

ఇంకా ఎన్ని వందల పేజీలు చెప్పడానికైనా అవకాశం వుంది.

ఈ వాచకాలన్నీ చూడక ముందు, 'తెలుగు నేర్పడం'లో ఇన్ని రకాల 'అద్భుత' పద్ధతులు వున్నాయని తెలీదు. ఇప్పుడైతే ఈ అద్భుతాలన్నీ తెలుసు. కానీ, ఈ అద్భుతాలన్నీ ఇంతటితో ఆగవు. భవిష్యత్తులో ఇంకా ఇంకా ఎన్ని రకాలు కనిపెట్టబోతారో, ఊహించడం కష్టం. ఎప్పుడు ఏది వస్తే దాన్ని చూసి తెలుసుకోవలిసిందే.

కొత్త వాచకాల్లో అస్త వ్యస్తతల్ని చూస్తే, ప్రతీ చోటా ఆశ్చర్యమే. ఎంతో సునాయాసంగా అర్థం చేసుకోగలిగే ఎంతో చిన్న చిన్న విషయాల మీద కూడా ఇంకా ఏకాభిప్రాయాలకు రాలేకపోవడాలూ, తప్పులు చెయ్యడాలూ, ఇంకా చర్చలూ, విమర్శలూ, సెమినార్లూ, వర్క్ షాపులూ - ఇదంతా ఊహా తీతమైనంత ఆశ్చర్యం కలిగించే విషయంగా వుంది.

ఎవరైనా 2 + 3 = 6 అని ఆ లెక్కని తప్పుగా చేసినప్పుడు, ఇంకొకరు, '6 కాదు, 5' అని దాన్ని సరిచేసి చూపిస్తే, తప్పు చేసిన మనిషి కూడా తప్పుని ఒప్పుకోక తప్పదు. లెక్కల్లో తప్పొప్పులు, అంకెల రూపంలో అంత స్పష్టంగా కనపడిపోతూ వుంటాయి. అక్కడ వంకర టింకర వాదాలు దాక్కోలేవు. కానీ, మాటలతో చర్చించే విషయాల్లో అలా జరగదు. ఇక్కడ ఎవరి వాదం వాళ్ళకి కరెక్ట్‌గా వున్నట్టు కనపడుతుంది. కానీ ఇక్కడ కూడా లెక్కల్లో వున్నంత ఖచ్చితమైన తర్కం వుంటుంది. ఇక్కడ కూడా ఒక తప్పుని ఎంతో స్పష్టమైన వాదంతో చూపించడం సాధ్యమే. కానీ, ఎంత స్పష్టంగా చూపించగలిగినా, ఎంత ప్రశ్నించగలిగినా, ఎన్ని చేసినా, ఎదటి పక్షం వాళ్ళు ఒప్పుకోరు. పైగా తమ తప్పుల్ని సమర్థించుకోడానికే దబాయింపు లతో ప్రయత్నిస్తారు. కాబట్టి, ఏ పుస్తకంలోనైనా తప్పొప్పుల గురించిన చర్చలూ, వాదోప వాదాలూ, విమర్శలూ చేసేది, 'ఎదటి పక్షం' కోసం కాదు. వాళ్ళు తెలుసుకుంటారనీ, మారతారనీ, కాదు. వాదోప వాదాలన్నీ 'పాఠకుల' కోసం మాత్రమే.

ఇక్కడ పాఠకులు - టీచర్లూ, పిల్లల తల్లి దండ్రులూ, వయోజన విద్యార్థుల శ్రేయోభిలాషులూనూ. అంతే కాదు, ఈ విషయాలన్నీ ఎవరు చదివితే వాళ్ళూ!

'తెలుగు నేర్పడం గురించి మాకెందుకు? తెలుగుని ఇప్పుడు మళ్ళీ నేర్చుకుంటామా, నేర్పుతామా?' అనుకోకూడదు. మన 'అక్షర జ్ఞానాన్ని' కూడా ఒక సారి పరిశీలించుకోవాలి.

చదువు నేర్చుకునే పిల్లలూ, పెద్దలూ కూడా విద్యార్థులే. ఆ విద్యార్థుల క్షేమం కోసం కొంచెం ఆలోచించండి! 10-1-1991

## 2 వ ముద్రణకు రాసిన

# ముందు మాట

ఈ పుస్తకం, మొదటి ముద్రణలో 410 పేజీలతో వుంది. రెండో ముద్రణ సమయంలో 'విషయాలు' తగ్గించకుండా 'పేజీలు' తగ్గించాలని ప్రయత్నించాను. కొన్ని చోట్ల వివరాల్ని క్లుప్తంగా మార్చాను. కొన్ని ఉదాహరణల్లో మాటల సంఖ్యని తగ్గించాను. కొన్ని చోట్ల 'పట్టికలు' తీసి వేసి, అందులో సారాంశాన్ని వాక్యాలతో చెప్పాను. పేజీలు తగ్గించాలని, ఈ రకం మార్పులు చాలా చేశాను. దీని వల్ల 100 పేజీలకు పైగా తగ్గాయి కూడా.

కానీ, ఈ రెండో ముద్రణలో, 2 కొత్త వాచకాల్ని పరిశీలనలోకి తీసుకోవలసి వచ్చింది. **'తెలుగు భారతి'** అనే ఒక ఒకటో తరగతి వాచకాన్నీ, ఒక వయోజన వాచకాన్నీ. దీని వల్ల, వీటికి సంబంధించిన పేజీలు కొత్తగా చేరాయి. అంతే గాక, నేను రాసిన 2 ఉత్తరాలు కూడా కొత్తగా చేరాయి. దీని వల్ల, పేజీల సంఖ్య దాదాపుగా మళ్ళీ మొదటికొచ్చింది.

ప్రతీ రీ ప్రింటు సమయం లోనూ మళ్ళీ మళ్ళీ కొత్త వాచకాల్ని చేర్చవలసిన అవసరం వుండదు. ఈ పుస్తకంలో 19 ఒకటో తరగతి వాచకాలకూ, 7 వయోజన వాచకాలకూ సంబంధించిన వివరాలు వున్నాయి. ఈ వాచకాలన్నిటినీ చూసిన అవగాహనతో ఏ కొత్త వాచకాన్ని అయినా అర్థం చేసుకోవడం సాధ్యమే.

ఇది 'కథ' కాదు, 'నవల' కాదు, 'కవిత్వం' కాదు. కానీ, ఆ 'అన్నిటికీ' సంబంధించినది. ఆ అన్నిటి మీద కన్నా మొట్ట మొదట దృష్టి పెట్టవలసినది. 'పిల్లల గ్రహింపు స్థాయి' గురించీ, 'భాష లక్షణాల' గురించీ, 'తెలుగు భాష ప్రత్యేకత' గురించీ, మనకు ఎంత తెలుసో, ఎంత తెలియదో, ఈ వాచకాలన్నీ రుజువు చేస్తాయి.

ఏ సమస్యలో అయినా, సరైన పరిష్కార మార్గం ఒకే రకంగా వుంటుంది. సరైనది రక రకాలుగా వుండదు. కానీ, తప్పు మార్గాలు అనేక రకాలు. తప్పులు ఎన్ని రకాలుగా వుండగలవో ఊహించడం సాధ్యం కాదు. 'చదువు నేర్పడం'లో కూడా సరైన మార్గం - ఒక్కటే. తప్పులు - అనేకం, అనంతం. సరైన మార్గాన్ని గ్రహించి, దాన్ని స్థిరపరచుకోకపోతే, ఈ వాచకాల తప్పు ధోరణులకు ముగింపు వుండదు.

ఈ వ్యాసం మొట్ట మొదట 1990లో రాసినప్పుడు ఏ పత్రిక లోనూ ఇవ్వలేదు. పుస్తకం గానే వచ్చింది. కానీ, ఇప్పుడు 1997లో రీ ప్రింటు సమయంలో, దీన్ని ఏదైనా పత్రికలో ఇవ్వాలనే అభిప్రాయం కలిగి **'వార్త'** దినపత్రికకు ఎడిటర్‌గా వున్న **ఎ.బి.కె.ప్రసాద్** గార్ని అడిగితే, ఆయన వెంటనే ఇవ్వమన్నారు. ఏ నిబంధనలూ పెట్టలేదు. సాధారణ పాఠకు లకు పట్టని విషయం ఇది. అయినప్పటికీ, దీన్ని ప్రచురించడానికి **ఎ.బి.కె.** సంకోచించలేదు.

ఇందులో ఒకటో తరగతి వాచకాలకు సంబంధించిన భాగం, **'ఒకటో తరగతికి ఘోర, దురంత, బీభత్స వాచకాలు'** అనే పేరుతో, 'వార్త'లో 4-4-1997 నించీ 24-4-1997 వరకూ, 21 రోజుల పాటు వచ్చింది. తర్వాత దాదాపు 20 రోజుల వరకూ పాఠకుల నించీ ఉత్తరాలు అనుకూలం గానూ, వ్యతిరేకం గానూ కూడా వచ్చాయి. వ్యతిరేక వాదనలకు నేను రెండు సందర్భాలలో జవాబులు ఇవ్వ వలసి వచ్చింది. (ఆ జవాబులు కూడా ఈ పుస్త కంలో ఇచ్చాను.)

ఆ తర్వాత **'అయోమయ వయోజన వాచకాలు'** అనే పేరుతో 'వార్త' లోనే 25-5-1997 నించీ 3-6-1997 వరకూ 13 రోజుల పాటు వచ్చింది. దీని మీద కూడా ఇద్దరు వయోజన వాచక రచయితలు తమ విధానాల్ని సమర్థించుకుంటూ రాశారు. కానీ అందులో కొత్త వాదనలేవీ లేకపోవడం చేత వాటికి నేను జవాబులు ఇవ్వలేదు.

ఈ పుస్తకంలో 'అచ్చు తప్పులు' చాలా వున్నాయి. కానీ, పాఠకులు కొంచెం స్వంత ఆలోచన చేస్తే, సరిగ్గా గ్రహించుకోవడానికి వీలైన విధం గానే వున్నాయి. అందుకే 'తప్పొప్పుల పట్టిక' ఇవ్వడం లేదు. అచ్చు తప్పులు లేకుండా పుస్తకాలు తీసుకు రావాలనేది ... ఇంకా 'దూరపు కల' గానే వుంది! అది ఎప్పటికీ 'తీరని కల' కూడా కావచ్చు. **29-6-1997**

# 1వ భాగం
# తెలుగు నేర్పడం ఎలా?

మీరు చిన్నప్పుడు 'ఒకటో తరగతి'లో 'తెలుగు వాచకం' ఏది చదివారో గుర్తు వుందా? నా కయితే గుర్తు లేదు. బహుశా ఎవరికీ గుర్తు వుండదు.

పోనీ మీ పిల్లలు ఏ వాచకాలు చదివారో గుర్తు వుందా? అదీ గుర్తు వుండదు. బహుశా చాలా మంది పిల్లలు తెలుగే చదివి వుండరు.

తెలుగు చదివే పిల్లలు ఇప్పుడు ఇంకా తగ్గిపోతున్నారు. కానీ ఎంత తగ్గినా, ఈ నాటికీ ఇంకా 'తెలుగు బడులు' బతికే వుంటున్నాయి. ఆ బడుల్లో పేదల పిల్లలు తెలుగే చదువు కుంటున్నారు. కానీ, వాళ్ళు అక్కడ ఏం నేర్చుకుంటున్నారు? **10**వ తరగతి పిల్లలు కూడా అక్షరాలు తప్పులు లేకుండా రాయలేరు. అంత కన్నా ఎక్కువ చదివిన వాళ్ళు కూడా అక్షరాల తప్పులు రాయడం చూశాను.

**7, 8** తరగతులు చదివే పిల్లలు, వాళ్ళ క్లాసు పుస్తకాలు గాక ఇతర పుస్తకాలు చదివితే, చాలా నెమ్మదిగా నదురుతూ బెదురుతూ చదువుతారు. ఏదన్నా రాయా లంటే, పది మాటలు రాస్తే, పాతిక తప్పులు!

"మా పిల్ల మూడో క్లాసు చదువుతోంది. ఇంకా అక్షరాలే రావు."

"మా పిల్లాడు ఐదు పేసయ్యాడు. ఏం లాభం? కార్డు ముక్కన్నా రాయలేడు."

ఈ రకం ఫిర్యాదులు చాలా వింటూ వుంటాం.

చదువులు ఇంత కన్నా సరి గానూ, ఇంత కన్నా త్వర గానూ నేర్పలేమా? సాధ్యం కాదా? పిల్లలు **3, 4** తరగతులు పూర్తి చేసేటప్పటికి ఏ పుస్తకమైనా నదురూ బెదురూ లేకుండా చదవగలిగే లాగానూ, తప్పులు లేకుండా రాయగలిగే లాగానూ నేర్పలేమా? అలా ఎందుకు చెయ్యలేక పోతున్నాం? కారణాలు ఏమిటో చూడా లంటే, 'ప్రారంభం' లోకి వెళ్ళాలి. అంటే, 'ఒకటో తరగతి' లోకి! అదే పునాది! అక్కడ వెతకాలి, కారణాల కోసం!

అక్కడ కనపడే ప్రధానమైన కారణం - 'తప్పుల తడకల తెలుగు వాచకం!'

టీచరు శ్రద్ధగా చదువు చెప్పాలంటే, 'వాచకం' సరిగా వుంటేనే అది సాధ్యం. లేకపోతే టీచర్ల శ్రమ అంతా వృధా! పిల్లలు, ఇంటికీ బడికీ ఎన్ని సంవత్సరాల పాటు తిరిగినా ఆ తిరుగుడంతా వృధా!

వాచకం 'సరిగా వుండడం' అంటే ఏమిటి? అలాంటి వాచకం ఎప్పుడూ లేదా, ఇప్పుడే లేదా? - ఖచ్చితంగా చెప్పా లంటే, ఎప్పుడూ లేదు. కానీ, గతంలో వాచకాలు, పూర్తిగా కాక పోయినా ప్రధాన మైన విషయాల్లో, సరి గానే వుండేవి. వాటిల్లో, చదువు నేర్పడం కోసం, ఒక 'క్రమం' వుండేది. కానీ ఇప్పటి వాచకాలు

ఆ క్రమాన్నంతా వదిలేస్తున్నాయి.

ఇప్పుడు ప్రతీ వస్తువు తోటీ వ్యాపారం ప్రారంభమై పోయినట్టుగా, 'ఒకటో తరగతి వాచకాల'తో కూడా వ్యాపారం ప్రారంభమై పోయింది. వెనకటి రచయితలు వాచకాల్ని కేవలం 'భాష దృష్టితో' రాస్తే, ఇప్పటి రచయితలు కేవలం 'వ్యాపారం దృష్టితో' రాస్తున్నారు. అంటే ఇతరుల వాచకాల్లో లేని కొత్తదనాలేవో తమ వాచకాల్లో చూపిస్తే తమ వాచకమే ఎక్కువ అమ్మకాలు సాధిస్తుందనే దృష్టితో. వాచకంలో ప్రతీ చోటా మార్పుల కోసం పోటీలు పడుతున్నారు. వాచకంలో ప్రతీ అంశాన్నీ ఆ మార్పుల కోసం ఛిన్నాభిన్నం చేస్తున్నారు. విపరీతమైన తప్పుడు సంస్కరణలు తెచ్చి పెడుతున్నారు.

మార్పులు గానీ, కొత్తదనాలు గానీ, పాత వాటి కన్నా ఉపయోగకరంగా ఉంటే, అది చాలా మంచిదే, ఆహ్వానించదగ్గదే. కానీ ఈ కొత్త దనాలన్నీ, 'ఉపయోగం' కోసం గాక, కేవలం కొత్తదనం కోసమే కొత్తదనంగా, వాచకాన్ని ఎప్పటికప్పుడు మార్చి వేస్తున్నాయి.

ఒకటో తరగతిలో చదువు ఎలా నేర్పాలో ఆ 'క్రమం' అంతా ఈ పాటికి ఏనాడో ఏర్పడిపోయి, స్థిరపడి పోయి వుండాలి కదా? ఆ క్రమాన్ని అందరూ తప్పని సరిగా అనుసరిస్తూ వుండాలి కదా? అలాంటి క్రమం ఒకటి ఉందని చాలా మంది అనుకుంటారు కూడా కదా? కానీ, అది నిజం కాదు. అలాంటి క్రమం ఇంకా ఏదీ లేదు.

'చదువు నేర్పడం' అంటే, మొదట 'అక్షరాలు' నేర్పాలా, 'వాక్యాలు' నేర్పాలా? అక్షరాలు నేర్పితే, వాటిని 'శబ్దాల' వరసని బట్టి నేర్పాలా, 'రూపాల' వరసని బట్టి నేర్పాలా? 'మొదట 7 అక్షరాలా, 12 అక్షరాలా, మొత్తం అక్షరాలా? 'అక్షరమాల'ని, వాచకంలో ఎక్కడ చూపించాలి? మొదట్లోనా, మధ్యలోనా, చివర్లోనా? లేకపోతే, ఎక్కడా చూపించ నక్కర లేదా? 'గుణింతాలు' నేర్పాలా, అక్కర లేదా? నేర్పితే ఎప్పుడు? మాటలు నేర్పేటప్పుడు పిల్లలకు అర్థమయ్యే మాటలే ఉండాలా, అర్థం కాకపోయినా ఫర్వాలేదా? 'ఒత్తులు' ఎప్పుడు? 'అంకెలు' ఎప్పుడు? 'తెలుగు వాచకం'లో ఎక్కాలు వుండవచ్చా, వుండకూడదా? ఉంటే, పన్నెండా, ఇరవయ్యా, 100 ఎక్కాలా? ఒకటో తరగతిలో 'ద్విత్వాక్షరాలు' కూడా చెప్పాలా, అక్కర లేదా? చెప్తే, శబ్దాల వరసల్లోనా, రూపాల వరసల్లోనా? - ఇలాంటి విషయాల్లో ఎవరైనా ఒకే రకంగా 'సరైన మార్గమే' చెపుతారని, ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులూ, పిల్లల తల్లిదండ్రులూ, అనుకుంటారు కదా? - కానీ, మేధావులైన వాచక రచయితలూ, అంతకన్నా ఉన్నతులైన భాషావేత్తలూ, అలా అనుకోరు. వారి సరైన మార్గం, వారికి ఏది తోస్తుందో అదే! వాచకంలో మార్పు చూపించ దలిస్తే, 'మార్పే' సరైన మార్గం! 'కొత్తదనమే' సరైన మార్గం!

"మొదట అక్షరాల గురించి చెప్పాలి" అంటే, అది పాత పద్ధతి.

"ఛ! అక్షరాలా? అంత పాత పద్ధతా? మొదట 'మాటలు' నేర్పాలి" అంటే, అది కొత్త పద్ధతి.

"ఛీ ఛీ! అక్షరాలూ కాదు, మాటలూ

కాదు మొదట 'వాక్యాలు' నేర్పాలి'' అంటే, అది మరింత కొత్త పద్ధతి! నవీనత్వం!

''మొదట వాక్యాలు నేర్పాలి - అన గానే సరిపోదు. ఆ వాక్యాలు ఎలా వుండాలి? విడి విడి వాక్యాలు కాదు! నాలుగేసి ఐదేసి వాక్యాలు కలిసి ఒక కవిత్వం గుత్తిలా ఉండాలి'' అంటే, అది నవీనత్వంలో ఆధునికత్వం! నవీన ఆధుని కత్వం!

కొంత కాలానికి, తెలుగు వాచకాన్ని ఇంగ్లీషులో రాస్తారు! బహుశా త్వరలో అదే జరగవచ్చు. అది మరింత ఆధునికత్వం కదా?

అలాగే, 'అక్షరాల్ని శబ్దాల వరసలో నేర్పాల'ని పాత వాళ్ళు భావిస్తే, 'కాదు, రూప సామ్య పద్ధతిలో నేర్పాలి' అని, ఆధునికులు కొత్త మార్గం కనిపెట్టారు!

కొందరు రచయితలు, 'తెలుగు - వాచకం' లోకి, ఎక్కాలూ ఇంగ్లీషు అక్ష రాలూ కూడా ఎక్కిస్తోంటే, మరి కొందరు రచయితలు, 'బాల శిక్షల్నీ - నిఘంటు వుల్నీ' కూడా జోడిస్తున్నారు!

'కొత్తదనాల' కోసం ఇంకా ఇంకా ఎవరి తంటాలు వాళ్ళు పడుతూనే వున్నారు. ఎవరి మార్గాలు వాళ్ళు వెతు క్కుంటూనే వున్నారు.

పాపం ప్రభుత్వ మేధావులు కూడా **ఱ** - ని, వుంచాలా, తీసి వెయ్యాలా అనో, **జ** - తో గుణింతం ఇవ్వాలా లేదా అనో, ఏదో ఒక చిట్టి పొట్టి అంశం మీద, వరసగా నెల రోజుల పాటు సుదీర్ఘ వర్క్ షాపులూ, సెమినార్ల మీద సెమినార్లూ, నిరవధిక గొలుసు మీటింగులూ జరిపి, చివరికి విషయం తేల్చలేక, సమస్యని రచయితల 'అంతరాత్మలకు' వదిలేస్తారు. ఆ రచయితలు ఒకటో తరగతికి కొత్త కొత్త ప్రక్రియలు ఇంకా ఇంకా కనిపెడుతూనే వున్నారు!

అలాంటి సరి కొత్త ప్రక్రియలతో ఇప్పుడు మళ్ళీ, అంటే ఈ 1997 జనవరి లోనే, ఒకటో తరగతికి, ఒక సరి కొత్త ప్రభుత్వ తెలుగు వాచకం విడుదల అయింది. దీని పేరు **"తెలుగు భారతి."** ఇదే పేరుతో, ఇదే ప్రభుత్వం, ఇదే తర గతికి, దీని కన్నా ముందు కూడా ఒక ''తెలుగు భారతి''ని ప్రచురించి వుంది. కానీ, ఆ పాత తెలుగు భారతిని తోసి వేసి, ఇప్పుడు ఈ సరికొత్త తెలుగు భారతి రంగు రంగులతో ఆర్భాటంగా వచ్చేసింది! దీని తయారీకి 33 మంది మేధావులు కృషి చేశారు. వీరిలో ఉపాధ్యాయులూ, ప్రధానోపాధ్యాయులూ, లెక్చరర్లూ, సీని యర్ లెక్చరర్లూ, రీడర్లూ, ప్రొఫెసర్లూ విషయ నిపుణులూ, సంశోధకులూ, సలహా దారులూ - వంటి వారెందరో వున్నారు.

'లోటు పాట్లు లేని గుణాత్మక విలు వలు గల' ఒకటో తరగతి వాచకాన్ని రూపొందించడం కోసం, దాదాపు 60 ఏళ్ళుగా జరుగుతోన్న ప్రయత్నాల్లో ఇప్పటికి ఇది మళ్ళీ కొత్త ప్రయత్నం.

''ఈ వాచకంపై అభిప్రాయాలను, సలహాలను, పాఠశాల విద్యా కమీషనరు మరియు సంచాలకుల వారికి పంపవలసి నదిగా మనవి'' అని, ఈ వాచకానికి రాసిన 'ముందు మాట'లో మనవి చేశారు.

'వాచకం' గురించి చెప్పమన్నారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=686**

* * *

**Read more books of Ranganayakamma @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=181**